క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

చింతపల్లి : మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుర్మేటి కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా వరికుప్పల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వేముల బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా గ్యార పరుశురాములు, కోశాధికారిగా శంకర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, పెద్దయ్య, లక్ష్మయ్య, వీరయ్య పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి మహోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గొల్లగూడెంలో ముత్యాలమ్మతల్లి, నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించి అన్ని హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 5న చేపట్టనున్న చలో హైదరాబాద్ లేబర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌కె.బాబా, పల్లా సుదర్శన్, దుర్గయ్య, కాసులు, సైదులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి



దీక్షలో మాట్లాడుతున్న కుమార్‌నాయక్

దేవరకొండ : తెలంగాణ ప్రభుత్వం 25వేలతో తక్షణమే మెగా డీఎస్సీని నిర్వహించాలని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు నేనావత్ కుమార్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రైవేట్‌కు దీటుగా బలోపేతం చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లీశ్వరి శ్రీశైలంయాదవ్, పాపానాయక్, కొర్ర రాంసింగ్, సుజిత్‌యాదవ్, ఎర్ర నగేష్, కార్తీక్, సక్కు, ఫయాజ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



చెక్కు అందజేస్తున్న సిద్ధార్థ

మిర్యాలగూడ : సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసచారికి మంజూరైన రూ.2.50లక్షల సీఎం సహాయ నిధి చెక్కును శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. అదేవిధంగా తాళ్లగడ్డలోని 2వ వార్డుకు చెందిన శంకర్‌కు మంజూరైన రూ.36వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బాసాని గిరి, పాట్ల వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ అందజేత

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు శనివారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్‌ను అందజేసిన ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థను గ్రంథాలయ విద్యార్థులు, లైబ్రేరియన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు సీహెచ్ ఎల్ఎన్ రెడ్డి, కుమ్మరికుంట్ల సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు శిరసనగండ్ల శ్రీకాంత్, ఘంట శ్రవణ్‌కుమార్, వినోద్‌నాయక్, ఎలుగుబెల్లి నాగరాజు, రాంబాబు తదితరులున్నారు.

గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : గిరిజనులకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ అమలు చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య నాయకులు కోరారు. హామీలు అమలు చేయాలని కోరుతూ శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎండీ.సయ్యద్, వలపట్ల వెంకన్న, రాంబాబునాయక్, శ్రీకాంత్, లింగానాయక్ తదితరులున్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేయాలి

మిర్యాలగూడ : దివంగత సీఎం వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డలో గల ఆయన విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కోడూరు భిక్షం, పసుపులేట శేఖర్, ఉదయ్‌కుమార్, సుమంత్, మహేష్, శేఖర్, నాగరాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

వైఎస్సార్ సేవలు మరువలేనివి

దేవరకొండ : దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివని అఖిల భారత ఆదివాసీ జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌లాల్‌నాయక్, కేతావత్ బీల్యానాయక్, వడ్త్య రమేష్‌నాయక్, దూదిపాళ్ల వేణుధర్‌రెడ్డి, శ్రీధర్‌నాయక్, నాగరాజు, పొట్ట సుగుణయ్య, చంద్రమౌళి, శ్రీకాంత్ ఉన్నారు.

త్రిపురారం : పేదల గుండెల్లో నిలిచిన నాయకుడు వైఎస్సార్ అని ఆయన వీరాభిమాని షేక్ ఖురాన్ అన్నారు. శనివారం మండలంలో వైఎస్సార్ 14వ వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బెజ్జికల్ గ్రామంలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జానివియా, గుండు శ్రీను, అలుగుబెల్లి ప్రసాద్, అలుగుబెల్లి రామయ్య, ఎల్లయ్య, గంగాధర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్

హాలియా : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ 14వ వర్ధంతి వేడుకలను అనుముల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ అభివృద్ధి పథకాలను వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టి అమలు చేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వాసులు, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, మైనార్టీ, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మజహర్ మోహినోద్దీన్, పాండు నాయక్, సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాంపాటి శ్రీనివాస్, బూడిద విజయ్‌కుమార్, నామిని సుధాకర్, తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో శనివారం దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పల్లె సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారాయణదాసు యాదగిరి, పేర్ల కొండల్, నగేష్, శివయ్య, లింగయ్య, కుడికళ్ల శ్రీను, మైలు రాంరెడ్డి, అరవింద్, తదితరులున్నారు.



త్రిపురారం : బెజ్జికల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అభిమానులు



పెద్దఅడిశర్లపల్లి : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అడవిదేవులపల్లి : వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము మండలానికి చెందిన 56మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా కల్పిస్తుందని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం రూ.1లక్ష అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేతావత్ బాలు, లోకసాని తిరుపతయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సర్వయ్య, లోక్యానాయక్, రవి, రమేష్, తదితరులున్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

అమృత్ వాటిక నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

గుర్రంపోడు : 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత అమృతోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం అమృత్ వాటిక నిర్మాణంలో దేశంలోని ప్రతి ప్రాంతం భాగస్వామ్యం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామంలో 'మేరీ మాటీ-మేరా దేశ్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అమృత పూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదరిశ వినోద్, నాగిరెడ్డి, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యం

పెద్దవూర : బీజేపీతోనే అవినీతిరహిత పాలన సాధ్యమవుతుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెల్మగూడెం గ్రామంలో నాభూమి.. నాదేశం, మేరీ మాటి.. మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రామాలయంలో మట్టిని సేకరించి మాట్లాడారు. మట్టిలో పుట్టిన వీరులకు వందనం సమర్పణ భావంతో దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరులను స్మరించుకునేలా దేశ రాజధాని న్యూఢిల్లీలో స్థూప నిర్మాణానికై ప్రధాని మోదీ పిలుపు మేరకు పార్టీలకతీతంగా ప్రతి గ్రామంలో మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేరీ మాటీ..మేరీ దేశ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సహ ఇన్‌చార్జ్ చెన్నం గంగా, బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, నాయకులు చిట్టిమళ్ల సరేష్, గోవింద్, నులక వెంకట్‌రెడ్డి, చెన్నం నరేష్, పద్మ, స్వాతి, తిరుపతయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడు : అమృత కలశం పూజలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

రాబోయే ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపిస్తాం

పెద్దవూర : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బహుజనుల సత్తా చూపిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమళ్ల వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల ముందు బహుజన చైతన్య సైకిల్ యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చే నెల ఒకటో తేదీన హాలియాలో నిర్వహించనున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయడం కోసం మండలంలో అన్ని గ్రామాల్లో బహుజన చైతన్య సైకిల్‌యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు, నాయకులు ఆదిమళ్ల సత్యనారాయణ, మంద ఏలియా, తరి రవికుమార్, శాంతికుమార్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

హాలియా : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు విమర్శించారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే పాఠ్యాంశాలను తొలగించి మతతత్వం నూరిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా రంగాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. అందరికీ సమాన విద్య అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించాలని కోరారు. విద్యా సంస్థల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. అంతకు ముందు విద్యార్థులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, లక్ష్మణ్, రేణుక, సైదా, రమేష్, వెంకటేష్, వీరన్న, జగన్, కమల్, శంకర్, తరుణ్, రవి, సంపత్, ఆకాష్, ప్రసన్న, నాగపుష్ప, అనిల్, వినయ్, సాయి, సంతోష్ తదితరులు ఉన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

విద్యార్థుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటం ఆడుతున్నారని టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన తెలుగునాడు విద్యార్థి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.5179 కోట్లు చెల్లించలేదన్నారు. టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డేబోయిన శ్రీనివాస్, నసీరుద్దీన్‌బాబా, నూకపంగ కాశయ్య, చావాల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, రమేష్‌నాయక్, శోభన్‌బాబు, జశ్వంత్, కోటేష్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

'ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. ఆశీర్వదించండి'



మాట్లాడుతున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

త్రిపురారం : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తానని మీ ఆశీర్వాదం కావాలని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ ముప్వా వేణుగోపాల స్వామి దేవాలయానికి రూ.50వేలు, యాదవుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన గంగమ్మ తల్లి దేవాలయానికి రూ.50వేలు, మహిళల కోలాట బృందానికి రూ.20వేల ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జాజాల రామారావు, ఉపసర్పంచ్ గంగుల రేణుక శ్రీనివాస్, ఆలయ చైర్మన్ గోపగాని శ్రవన్, గోపగాని వెంకయ్య, చిన్న మట్టయ్య, బోడ్డు చిన్న సాయిలు, గంగుల ఉపేందర్, గోపగాని నర్సయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దుకాణదారులకు నోటీసు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో పైలాన్‌కాలనీ పిల్లర్ నుంచి జెన్కో వరకు రూ.9కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అడ్డుగా దుకాణ యజమానులకు మున్సిపల్ అధికారులు శనివారం నోటీసులు అందజేశారు. నిర్మాణాలను 15రోజుల్లో స్వతహాగా తొలగించుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తొలగిస్తామని నోటీసులు ఇచ్చారు.

అర్హులను ఓటరుగా నమోదు చేయించాలి



మిర్యాలగూడ : బీఎల్‌ఓలకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ చెన్నయ్య



కొండమల్లేపల్లి : బీఎల్ఓలకు కిట్లు అందజేస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

మిర్యాలగూడ : 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయించాలని, వయస్సు నిర్ధారణ కోసం తప్పనిసరిగా విద్యార్హత సర్టిఫికెట్ జత చేయాలని ఆర్డీఓ బి.చెన్నయ్య బీఎల్‌ఓలకు సూచించారు. శనివారం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ఓటు నమోదు సవరణను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. చనిపోయిన వారి ఓట్ల వివరాలను కుటుంబ సభ్యుల ద్వారా ఫారం-7ను తీసుకోవాలన్నారు. డబుల్ ఓట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోని తొలగించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ హాజీబాబా తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని చాంప్లాతండాలో శనివారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ సురేష్‌కుమార్ పరిశీలించారు. అనంతరం నూతన ఓటరు నమోదుపై బీఎల్‌ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఎస్ఐ హరిబాబు, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ తదితరులున్నారు.

బీఎల్‌ఓలకు కిట్లు అందజేత

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలో విధులు నిర్వహిస్తున్న బీఎల్‌ఓలకు తహసీల్దార్ అరుణమ్మ శనివారం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

కొండమల్లేపల్లి : 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు కోరారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. శని, ఆదివారం రెండు రోజుల పాటు నూతన ఓటర్ల నమోదు కోసం ఫారం-6, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం బీఎల్‌ఓలకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దివ్యారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, బీఎల్‌ఓలు జ్యోతి, శోభ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ నందినిరవితేజ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ పెంపొందుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు కుందూరు వరలక్ష్మి మెమోరియల్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్ఎం పిచ్చయ్య, కోఆప్షన్ మెంబర్ నాగుల్‌మీరా, పీఈటీ విద్యాసాగర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో పట్టు సాధించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో మెలికలు నేర్చుకొని క్రీడలపై పట్టు సాధించాలని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు ఎంఈఓ తరి రాము తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డివిజన్ స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు ఎక్కలూరి సునీత, గంగ, ఉపాధ్యాయులు నోవ, పాఠశాల చైర్మన్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ నందినిరవితేజ



తిరుమలగిరి : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ భగవాన్ నాయక్

ముగిసిన క్రీడా పోటీలు

పెద్దవూర : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా ఎంపిక పోటీలు శనివారం ముగిశాయి. మొదటి రోజు బాలుర విభాగంలో అండర్-14, అండర్-17 విభాగాలలో పోటీలు నిర్వహించగా, రెండో రోజు బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 విభాగాలలో పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అన్ని విభాగాలలోనూ డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాస్, పీడీ శోభారాణి, పీఈటీలు నారాయణరెడ్డి, లచ్చయ్య, పద్మ, కిరణ్, ఝాన్సీ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం ఎన్నికలో ఘర్షణ



రాస్తారోకో చేస్తున్న చామలేడు గ్రామస్తులు

గుర్రంపోడు : మండలంలోని చామలేడు గ్రామంలో శనివారం జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలో ఘర్షణ నెలకొంది. గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో భాగంగా ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక సమయంలో గ్రామస్తులు పలువురు చెరువు తమ గ్రామంలో ఉందని, మా గ్రామ రైతులకు సభ్యత్వం కల్పించకుండగా కట్టవారిగూడెం గ్రామ రైతులు ఎక్కువ మంది సభ్యత్వం పొందారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకే అర్హత గల వారికి నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం కల్పించామని అధికారులు తెలిపినా వినకుండా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ లోగా కొందరు గ్రామపంచాయతీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లడంతో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసం కావడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఎన్నికను అర్ధాంతరంగా నిలిపివేశారు. తమను పోలీసులు కొట్టారంటూ మండల కేంద్రానికి చేరుకుని రాస్తారోకో చేశారు. అక్కడ జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలు కావచ్చని పోలీసులు లాఠీచార్జీ చేయలేదని ఎస్ఐ శివప్రసాద్ నచ్చజెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

సంక్షిప్త సమాచారం

మహాసభను విజయవంతం చేయాలి

హాలియా : దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న మిర్యాలగూడలో నిర్వహించే దళిత ఐక్య మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్, అనుముల మండల కన్వీనర్ దుబ్బ కోటేష్, కాశీం, వెంకటయ్య, రాములు, వాసు, కోటి తదితరులు ఉన్నారు.

భగీరథ నీరు సక్రమంగా అందేలా చర్యలు

త్రిపురారం : భగీరథ నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ నిరంజన్ సిన్హా అన్నారు. శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని గ్రామానికి చెందిన ఇరిగి క్రాంతికుమర్ ఇటీవల పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్ ద్వారా సమస్యను విన్నవించారు. దీంతో స్పందించిన భగీరథ గ్రిడ్ డీఈ నిరంజన్ శనివారం గ్రామానికి చేరుకుని పలు వీధుల్లోని భగీరథ పైప్‌లైన్‌లు, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, ఇళ్లల్లోని నల్లాలను గ్రామస్తులు, మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట భగీరథ గ్రిడ్ ఏఈ ప్రవీణ్‌కుమార్, సైట్ ఇంజనీర్ అనీల్, ఇరిగి క్రాంతికుమార్, ఠాకూర్ నరసింహ సింగ్, ఠాకూర్ రమేష్‌సింగ్, కోటేష్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కొండమల్లేపల్లి : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. పోషకాహార వారోత్సవాల సందర్భంగా శనివారం కొండమల్లేపల్లి సెక్టార్‌లోని గుడితండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమారి, అంగన్‌వాడీ టీచర్ విజయ, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇంటి పైకప్పు



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మి

డిండి : మండల పరిధిలోని ప్రతాప్‌నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో గ్రామానికి చెందిన రాత్లావత్ సోమ్లా ఇల్లు పైకప్పు కూలింది. ఈ సమయంలో సోమ్లా కుటుంబ సభ్యులు వేరే చోటుకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి శనివారం కూలిన ఇంటిని పరిశీలించి బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు.